భారతజాతి కీర్తి పతాకం మోక్షగుండం



కడప సెవెన్‌రోడ్స్ : మోక్షగుండం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీర్లు

కడప సెవెన్‌రోడ్స్ : భారతదేశ కీర్తి పతాకాన్ని అంతర్జాతీయ వీధుల్లో ఎగురవేసిన మహనీయుడు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజనీరు శ్రీనివాసులురెడ్డి అన్నారు. శుక్రవారం ఇంజనీర్స్‌డే సందర్భంగా ఎస్ఈ కార్యాలయంలో మోక్షగుండం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఇంజనీరింగ్ రంగంలో అద్భుతాలు సృష్టించి అందరికీ ఆదర్శప్రాయంగా విశ్వేశ్వరయ్య నిలిచారని కొనియాడారు. భారత ప్రభుత్వం ఆయన ప్రతిభా పాటవాలు, అంకిత భావాన్ని గుర్తించి భారతరత్న బిరుదుతో సత్కరించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్యాం సుందర్‌రాజు, బద్వేలు ఈఈ నాగరాజ, పలువురు డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ ప్రతిభకు మూలస్తంభం మోక్షగుండం

వైవీయూ/ కడప కల్చరల్ : ఇంజినీరింగ్ ప్రతిభకు మూలస్తంభం లాంటివాడు డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మోక్షగుండం జయంతి పురస్కరించుకుని కడప ఆఫీసర్స్‌క్లబ్‌లో ఇంజినీర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక కట్టడాలకు రూపకల్పన చేసిన నిజమైన భారతరత్నం మోక్షగుండం అన్నారు. క్లబ్ కార్యదర్శి యధుభూషణ్‌రెడ్డి , కోశాధికారి జి.కె. వీరభద్రయ్య మాట్లాడారు. అనంతరం పలువురు ఇంజినీర్లను క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ సంయుక్త కార్యదర్శి డా. వల్లూరు బ్రహ్మయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఇంజినీర్లు...జాతి భవిష్యత్ నిర్మాతలు

కడప కల్చరల్ : ఇంజినీర్లు మన జాతి భవిష్యత్తును బలంగా నిర్మించే శక్తిగల వారని ఏపీఎస్ పీడీసీఎల్ డీఈ వీరభద్రయ్య అన్నారు. మోక్షగుండం జయంతిని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, కార్యదర్శి కొండూరు జనార్దన్‌రాజులు శుక్రవారం తన కార్యాలయంలో 12 మంది ఇంజనీర్లను సత్కరించారు. ముఖ్య అతిథిగా లయన్స్ అడ్మినిస్ట్రేటర్ కె.చిన్నపరెడ్డి హాజరయ్యారు. లయన్స్ కోశాధికారి దేవతి రవి, డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

మను పాలిటెక్నిక్‌లో..

కడప ఎడ్యుకేషన్: కడప నగర శివార్లలోని మను పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మోక్షగుండం జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ముఖ్సిత్‌ఖాన్ అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ డాక్టర్ హాకీమొద్దీన్, మొహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

– కేఓఆర్ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ గిరిధర్ శుక్రవారం కేఓఆర్ఎంలో ఇంజనీర్స్ డేని పురస్కరించుకుని విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు పోటీలను నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు.

మోక్షగుండంకు ఘన నివాళి

కడప కార్పొరేషన్: ఇంజనీర్స్ డే సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మోక్షగుండం చిత్రపటానికి కమిషనర్ ప్రవీణ్‌చంద్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మోక్షగుండం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రత్నాల రాజు, ఈఈ నారాయణస్వామి, డీఈ అబిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



వైవీయూ : కడప ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజినీర్లకు సన్మానం



కడప కార్పొరేషన్: మోక్షగుండం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్



కడప ఎడ్యుకేషన్: విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ ముఖ్సిత్‌ఖాన్



కడప కల్చరల్: సత్కారం అందుకున్న ఇంజినీర్లు

వాణిజ్య బ్యాంకులకు దీటుగా సేవలందించాలి

– ఈ స్టాంపింగ్‌ను ప్రారంభించిన కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్



ఈ- స్టాంపింగ్ డ్యాకుమెంట్స్ ఖాతదారులకు అందచేస్తున్న కమిషనర్, చైరపర్సన్

కడప అగ్రికల్చర్: నేటి పోటీ ప్రపంచంలో వాణిజ్య బ్యాంకులకు దీటుగా డీసీసీ బ్యాంకు సేవలను అందించేందుకు బ్యాంకు అధికారులు కృషి చేయాలని కడప నగరపాలక కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ సూచించారు. కడప డీసీసీ బ్యాంకు హెడ్ ఆఫీసులో శుక్రవారం ఈ- స్టాంపింగ్‌ను డీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి అధ్యక్షతన, సీఈఓ కందుల రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇద్దరు ఖాతాదారులకు ఈ స్టాంపింగ్ డ్యాక్యుమెంట్లను ప్రింట్ తీసి అందచేశారు. కడప డీసీసీ బ్యాంకు జాతీయస్థాయిలో ఉత్తమ సహకార కేంద్ర బ్యాంకుగా ఎంపికైనందుకు మల్లెల ఝాన్సీరాణి, కందుల రాజేంద్రకుమార్, సిబ్బందిని కమిషనర్ అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ బ్యాంక్ రానున్న రోజుల్లో వాణిజ్య బ్యాంకులకు దీటుగా పనిచేయాలన్నారు. రైతులతోపాటు అన్ని వర్గాల వారికి బ్యాంకు సేవలను విస్తరించాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినవి ఇక మీద ఈ – స్టాంపింగ్ కోసం కడప డీసీసీకి పంపిస్తామన్నారు. డీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి మాట్లాడుతూ ఈ- స్టాంపింగ్ ప్రజలకు చాలా సులువుగా ఉంటుందన్నారు. ఇందులో చాలా సెక్యూరిటీ ఫ్యూచర్స్ ఉన్నాయన్నారు. అలాగే డ్వాక్రా రుణాలు కేవలం 8.3 శాతానికే ఇస్తున్నామన్నారు. జగనన్న తోడు, సీఎం స్వానిధి, టిడ్కో రుణాలు, జగనన్న పాలవెల్లువ రుణాల మంజూరులో కడప డీసీసీ బ్యాంకు ప్రథమస్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు వీరారెడ్డి, హుస్సేన్‌పీరా, ఆప్‌కాబ్ జీఎం సురేంద్ర, డీసీసీ బ్యాంకు జీఎం రాజామణి, సలహాదారు సహదేవరెడ్డి, డీజీఎంలు, ఆప్కాబ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పని సరి

వీరపునాయునిపల్లె : ఖరీఫ్‌లో పంట సాగు చేసిన ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని ఉరుటూరు, తలపనూరు సచివాలయంలో నిర్వహిస్తున్న ఈకేవైసీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. పంటనమోదు చేసినంత మాత్రాన ప్రభుత్వ రాయితీలకు అర్హులు కాదని పంట నమోదుతో పాటు ఈకేవైసీ చేయించుకోవాలని రైతులకు సూచించారు. ఇప్పటి వరకు 3727 మంది రైతులకు సంబంధించి 12502 ఎకరాలలో పంట నమోదు చేశామన్నారు. 1801 మంది రైతులకు ఈకేవైసీ చేయించామన్నారు. మిగిలిన రైతులు చేయించుకోవాలన్నారు.

స్థల వివాదాన్ని పరిష్కరిస్తాం

కమలాపురం : మండల పరిధిలోని ఎర్రగుడిపాడు హైస్కూల్‌కు వెళ్లే రహదారి వివాదాన్ని పరిష్కరిస్తామని స్కూల్ సేఫ్టీ ఆఫీసర్ రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన ఎర్రగుడిపాడు జడ్పీ హైస్కూల్‌ను పరిశీలించారు. రహదారి వివాదం గురించి వైస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఈఓ 1, 2లు బేబి, సుభాషిణిలతో కలసి గ్రామస్తులతో మాట్లాడారు. పాఠశాల రహదారి వివాదం గురించి చర్చించారు. ఇది మీ గ్రామ పాఠశాల అని, మీరు పెద్ద మనసు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. వివాదాలకు వెళ్లవద్దన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎర్రగుడిపాడు జడ్పీ హైస్కూల్ రహదారి వివాదాన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

ఐటీఐకి దరఖాస్తుల ఆహ్వానం

జమ్మలమడుగు : విద్యార్థులు ఐటీఐలో చేరటానికి దరఖాస్తులు చేసుకోవచ్చు అని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ నవరూప్‌కుమార్ తెలిపారు. ఐటీఐలో ఫిట్టర్, వెల్డర్ సీట్లు ఖాళీగా ఉన్నాయని అర్హులైన విద్యార్థులు ఈనెల 19వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు 22న జరిగే కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని సూచించారు.

జైబోలో గణపతి మహరాజ్‌కీ..!



బ్యాండు మేళాలతో గణపయ్య విగ్రహాన్ని తరలిస్తున్న భక్తులు

కడప కల్చరల్ : గణపతి ఉత్సవాలకు కేవలం ఒక్కరోజే సమయం ఉంది. పందిళ్లలో ప్రతిష్ఠించేందుకు గణనాథుని విగ్రహాలను తరలించడం మొదలైంది. అడ్వాన్సులు చెల్లించి ఉంచిన వారు ప్రత్యేక వాహనాలలో విగ్రహాలను తెచ్చుకుంటూ ఉండగా, మరికొందరు నిర్వాహక బృందాలు అప్పటికప్పుడు విగ్రహాలను ఎంపిక చేసుకుని ట్రాక్టర్లు, లారీలలో పందిళ్లకు చేరుస్తున్నారు. 'జై బోలో గణపతి మహ రాజ్ కు' అంటూ నినాదాలు చేస్తూ విగ్రహాలను ఉత్సాహంగా, కోలాహలంగా పందిళ్లకు తీసుకు వెళుతున్నారు. శుక్రవారం నాటికి 40 శాతం విగ్రహాలను పందిళ్లకు చేర్చారు. పలుచోట్ల పందిళ్ల నిర్మాణం ఇంకా జరుగుతూనే ఉంది. మిగతా చాలాచోట్ల నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయి. కేవలం కడప నగర శివార్లలోని షెడ్ల ద్వారా ఆరు నుంచి పదిహేను అడుగుల విగ్రహాలు 1500 దాక విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయి. వాటిలో 400 విగ్రహాలకు పైగా కడప నగరంలోనే ప్రతిష్ఠించనున్నారు. సమీప గ్రామాలు, చిన్న మండలాల్లో కూడా ప్రతిష్ఠ కోసం విగ్రహాలను కొంటున్నారు.

అడ్డొచ్చిన అమావాస్య

సాధారణంగా చవితి పందిళ్ల వద్దకు వినాయక విగ్రహాన్ని ఒకటి, రెండు రోజులముందు తెచ్చి ఉంచుతారు. కానీ 14, 15 తేదీలలో అమావాస్య గడియలు ఉండడంతో కొందరు 13వ తేది నాటికే విగ్రహాలు తెచ్చి పెట్టుకోగా, మరికొందరు 14వ తేది సాయంత్రం నుంచి విగ్రహాలను తరలించడం మొదలు పెట్టారు. కొందరు విగ్రహాలను కొనుగోలు చేసి శనివారం తరలించేందుకు ఏర్పాటు చేసుకున్నారు. నిమజ్జనం నాడు బ్యాండు మేళాలు ఉపయోగించడం పరిపాటి. కానీ ప్రస్తుతం పలుచోట్ల విగ్రహాలను పందిళ్లకు చేర్చే సమయంలో కూడా బ్యాండు ఉపయోగిస్తున్నారు.

ఈ క్రాప్ నమోదులో పొరపాట్లకు తావివ్వరాదు



ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ నరసింహారెడ్డి

వల్లూరు : ఈ క్రాప్ నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా త్వరగా పూర్తి చేయాలని కమలాపురం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నరసింహారెడ్డి తెలిపారు. పైడికాలువ, జంగంపల్లె గ్రామాల్లో పూరైన ఖరీఫ్ పంటల ఈ క్రాప్ నమోదును మండల వ్యవసాయ శాఖ అధికారి సాయిజ్యోతితో కలిసి శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ పంట నమోదు ఆధారంగా రైతులకు ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా అందించే సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. ఈ క్రాప్ నమోదులో వ్యత్యాసాలు వుంటే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి రైతు భరోసా కొరకు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని, సొంత భూమి కలిగి రైతు భరోసా మంజూరు కాని వారు, కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొందిన వారు నమోదు చేసుకోవాలన్నారు.

అన్ని రకాల రుణాలు అందజేస్తాం



డీసీసీ బ్యాంక్ అందిస్తున్న సేవలను ప్రజలకు వివరిస్తున్న మేనేజర్ సుధీర్‌రెడ్డి

కమలాపురం : తమ బ్యాంక్ కేవలం రైతులకు మాత్రమే కాదని, అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల రుణాలను అందిస్తామని డీసీసీ బ్యాంక్ మేనేజర్ సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని సి.గోపులాపురంలో ప్రజలకు బ్యాంక్ అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించి మాట్లాడారు. రైతులకు అవసరమైన ధీర్ఘకాలిక రుణాలు, ల్యాండ్ డెవలప్‌మెంట్, గొర్రెలు, బర్రెలు, ట్రాక్టర్, పంటరుణాలు, పంటేతర రుణాలు అందిస్తామన్నారు. అలాగే అన్ని వర్గాల ప్రజలకు తక్కువ వడ్డీతోనే బంగారు రుణాలు అందిస్తామన్నారు. అతి తక్కువ నగదు రూ.500తో మాత్రమే ఖాతా తెరవవచ్చన్నారు. లాకర్ సౌకర్యం సైతం తమ బ్యాంక్‌లో ఉందన్నారు. ప్రజలందరూ తమ బ్యాంక్ సేవలను వినియోగించు కోవాలన్నారు.

రైతులు పర్యావరణ పరిశీలన చేపట్టండి

కమలాపురం : వరి పంట సాగు చేసిన రైతులు తమ పంటలో పర్యావరణ పరిశీలన చేపట్టాలని ఏఓ సరస్వతి తెలిపారు. శుక్రవారం టి.చదిపిరాళ్ల గ్రామంలో వరి పంటలో 8వ వారం పొలంబడి కార్యక్రమాన్ని ఆమె నిర్వహించి మాట్లాడారు. రైతులందరూ తాము సాగు చేసిన వరి పంటలో పర్యావరణ పరిశీలన చేపట్టాలన్నారు. పంట పర్యావరణ పరిశీలనలో భాగంగా చ.మీ.లో మిత్ర పురుగులు, శత్రు పురుగులను లెక్కించాలన్నారు. మిత్ర పురుగులు ఎక్కువ మొత్తంలో ఉండి, శత్రు పురుగులు తక్కువ మొత్తంలో ఉంటే మందుల వాడకం అవసరం లేదన్నారు.

వాతావరణాన్ని బట్టి పురుగు మందులు పిచికారి చేయాలన్నారు. వర్షాభావ పరిస్థితులుంటే పురుగు మందులు పిచికారి చేయాల్సిన అవసరం ఉండదన్నారు. అలాగే వరి పొలంలో లింగాకర్షక ఎర బుట్టలను అమర్చి కాండం తొలుచు పురుగులను నివారించవచ్చన్నారు. ఎకరాకు 4 నుంచి 8 లింగాకర్షక బుట్టలను అమర్చాలన్నారు. అలాగే తెలుపు, నీలం రంగుల జిగురు అట్టలను 10–15 అమర్చి తెల్లదోమ, పచ్చదోమ పురుగులను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దు



సమావేశంలో మాట్లాడుతున్న శామ్యూల్‌రెడ్డి

వేంపల్లె : జీవితం ఎంతో విలువైనదని, క్షణికావేశంలో మనుషులలో జరిగే ఆలోచన ధోరణిని మార్చుకుని ఆత్మహత్యలు చేసుకోవద్దని ఎస్సీఏఫ్ చైర్మన్ డాక్టర్ శామ్యూల్‌రెడ్డి, యోగివేమన యూనివర్సిటీ సైకాలజి అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లలితలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 6, 8 ప్రోగ్రాం ఆఫీసర్లు అనూషరాజ్, రామసుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఇడుపులపాయ ఆర్కెవ్యాలీ ట్రిపుల్‌ఐటీలో ఆత్మహత్యల నివారణ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సౌజన్యంతో జీవితం ఎంతో విలువైనదని దానిని కాపాడుకుందాం అనే అంశంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి విద్యార్థి ఈ దశకు చేరడానికి కారణమైన తల్లిదండ్రులను ఎప్పుడు గుర్తుచేసుకుని వారిని మానసిక క్షోభకు గురిచేసే విధంగా ఆత్మహత్య ధోరణి విడనాడి భవిష్యత్తు కార్యాచరణకై శ్రమించాలన్నారు.

కొవ్వొత్తులతో ప్రదర్శన



మృతుల ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న ఆరోగ్యమాత పుణ్యక్షేత్రం ప్రతినిధులు

కడప కల్చరల్ : లిబియా దేశంలో భూకంపం, వరదల కారణంగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, నిరాశ్రయులైన వారికి సాయం అందించేందుకు ఇతర దేశాల ప్రజలు ముందుకురావాలని , ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర సహాయ డైరెక్టర్ ఫాదర్ విల్సన్, ఫాదర్ సురేష్, శాంతి సేవ సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ కోరారు. శుక్రవారం ఆరోగ్యమాత పుణ్యక్షేత్రంలో గురువులు, మదర్లు, విశ్వాసులతో కలిసి వారు కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్యమాత మదర్లు, గురువులు ప్రకాష్ రెడ్డి, అంతోని సెబాస్టియన్, కళ్యాణ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

రేపు గణపతి మట్టి విగ్రహాల పంపిణీ

కడప కల్చరల్/ కడప కార్పొరేషన్ : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక మురళి థియేటర్ ప్రక్కనగల ఎంజాయ్ కర్రీ పాయింట్ వద్ద మట్టి వినాయకుని విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఎంజాయ్ ఐస్ క్రీమ్ రవి, ఆయన సతీమణి, 23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మి పదేళ్లుగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు విగ్రహాలను ఉచితంగా అందజేయనున్నారు.

మినుము సాగుతో అధిక రాబడి



మాట్లాడుతున్న కేవీకే ప్రధాన శాస్త్రవేత్త వీరయ్య

కడప అగ్రికల్చర్: వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుతం మినుము సాగు అనుకూలం కృషి విజ్ఞాన కేంద్ర ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ వీరయ్య అన్నారు. శుక్రవారం కేవీకేలో అప్పరాజుపల్లె, బుసిరెడ్డిపల్లె రైతులకు మినుములో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీబీజీ-1 మినుము రకం ప్రస్తుతం విత్తుకోవడానికి అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ రకం మినుము పల్లాకు తెగులును తట్టుకునే పాలిష్ రకమన్నారు. పంట వేసిన 70 నుంచి 75 రోజులలో పంట చేతికి వస్తుందన్నారు. ఈ మినుము విత్తుకోవడం వల్ల ఎకరాకు 8 నుంచి 9 క్వింటాళ్ల దిగుబడి వస్తుందన్నారు. కేవీకే విస్తరణ శాస్త్రవేత్త మహేష్‌బాబు, కేవీకే శాస్త్రవేత్తలు శిల్పకళ, సాయి మహేశ్వరి, మానస, ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

రిమ్స్‌లో రోగుల సమస్యలను పరిష్కరించాలి

కడప ఎడ్యుకేషన్: రిమ్స్ ఆసుపత్రిలో రోగుల సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి అంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం రిమ్స్‌ను పీడీఎస్‌యూ నాయకులు సందర్శించి రోగుల సమస్యలను తెలుసుకున్నారు. అంకన్న మాట్లాడు తూ రిమ్స్‌లో తాగునీటి సమస్య ఉందన్నారు. రాత్రి 9 గంటలు దాటితే క్యాంటిన్ కూడా మూసి వేయడంతో డబ్బులతో కొనుక్కొవడానికి కూడా నీరు దొరకడం లేదన్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ఫ్యాన్లు సరిగా పనిచేయడం లేదన్నారు. రిమ్స్ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ ఎంపికలు



కబడ్డీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

కడప స్పోర్ట్స్ : కడప నగరంలోని డీఎస్ఏ క్రీడా మైదానంలో శుక్రవారం రెండోరోజు కడప మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడాఎంపికలు ఉత్సాహంగా సాగాయి. ఈ ఎంపికలను ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.అరుణకుమారి ప్రారంభించారు. బాల్‌బ్యాడ్మింటన్, కబడ్డీ, త్రోబాల్ క్రీడాంశాల్లో ఎంపికలు నిర్వహించి, మండల జట్లను ప్రకటించారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు బి. నిత్యప్రభాకర్, ప్రవీణ్ కిరణ్, సాజిత్, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, రామ్మూర్తి, రామచంద్ర, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



నృత్య ప్రదర్శనలో విద్యార్థినులు

వైవీయూ : విద్యార్థిదశలోనే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యోగివేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్ సూచించారు. శుక్రవారం కడప నగరం పక్కీరుపల్లెలోని శ్రీవివేకానంద మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డి.ఎస్.ఆర్. మనోహర్‌రెడ్డి , కళాశాల డైరెక్టర్ డా. ఎన్.పి. మధుసూదన్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనది

చెన్నూరు : ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదని ఎంఈఓ గంగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న వెంకట శ్రీనివాసులు, శ్రీనివాసమూర్తి, సుజాతలను ఆయన అభినందించారు. ఎంఈఓ 2 సునీత మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పినటువంటి విద్యాభ్యాసం ద్వారానే ఎంతటి వారైనా కాగలరన్నారు. అనంతరం ఉపాధ్యాయులు అవార్డు గ్రహీతలను సన్మానించారు. మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓ గంగనపల్లి సురేష్ బాబు, ఎంపీపీ సురేష్‌యాదవ్ పాల్గొన్నారు.

పరిశోధనలో లాంగ్వేజి ఎంతో కీలకం

వైవీయూ: పరిశోధనల రూపకల్పనలో లాంగ్వేజి అత్యంత కీలకమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆంగ్లశాఖ సహాయ ఆచార్యులు డా. జాస్తి అప్పస్వామి పేర్కొన్నారు. శుక్రవారం వైవీయూలో రీసెర్చ్ స్కాలర్లు వారి పరిశోధనలను ప్రామాణికంగా రూపొందించేందుకు అణువుగా ‘రీసెర్చ్ మెథడాలజీ’పై ఇస్తున్న శిక్షణకు ఆయన ముఖ్యవక్తగా విచ్చేసి ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పరిశోధన నివేదిక తయారీ, ప్రఖ్యాత జర్నల్స్‌కు ఆర్టికల్ రూపకల్పన, పరిశోధన రచన, భాషాశాస్త్రం, పరిశోధన సమీక్ష విషయాలపై అవగాహన కల్పించారు. వైవీయూ పర్యావరణ శాస్త్ర శాఖ ఆచార్యులు డా. శ్రీధర్‌రెడ్డి పరిశోధనలో డేటా కలెక్షన్, డేటా అనాలసిస్‌పై అవగాహన కల్పించారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంచాలకులు ఆచార్య చంద్ర ఓబులరెడ్డి మాట్లాడారు. ఆంగ్లశాఖ ఆచార్యులు డా. పుత్తా పద్మ, డా. మెర్సీ విజేత, డా. ఆర్.వి. జయంత్‌కశ్యప్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఈ విషయంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ హెల్త్ ట్రెనింగ్‌సెంటర్ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. శుక్రవారం నగరంలోని నాగరాజుపేట-1 సచివాలయంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. దోమకాటు వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పవన్ కల్యాణ్, సాయి ప్రసన్న, లక్ష్మీదేవి, ప్రసన్నలత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వస్తువుల వితరణ



మాట్లాడుతున్న రామకృష్ణ మిషన్ స్వామిజీ

కడప కల్చరల్ : కడప నగర శివార్లలోని రామకృష్ణ మిషన్‌లోగల వివేకానంద విద్యానికేతన్ పాఠశాలకు శుక్రవారం స్థానిక రోటరీ క్లబ్ ఆఫ్ కడప, రోటరీ గ్లోబల్ చాంపియన్స్ ఆధ్వర్యంలో వస్తువులను వితరణగా అందజేశారు. క్లబ్ సెక్రటరీ సుధీర్ రెడ్డి, మేడా నాగేశ్వరరావులు ఈ సందర్భంగా మిషన్ సెక్రటరీ స్వామి అనుపమానందజీ, స్వామి భీతిహరానందజీలకు మ్యాథ్స్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన వస్తువులు, ఆట సామాగ్రి, నీటి శుద్ధియంత్రాలను అందజేశారు. క్లబ్ సభ్యులు డాక్టర్ వారణాసి ప్రతాప్‌రెడ్డి, శివరామిరెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సుజన, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధమైన విద్యతో ఒత్తిడి దూరం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి

వైవీయూ : విద్యార్థులు క్రమశిక్షణ, నిర్దిష్టమైన ప్రణాళికలతో పరీక్షలకు సన్నద్ధం అయితే ఎలాంటి ఒత్తిడి దరిచేరదని వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వైవీయూలోని వసతిగృహాల్లో గుంటూరుకు చెందిన ఐదా స్పందన ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సహకారంతో వైవీయూ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఆధునిక జీవన విధానంలో ఒత్తిడి తగ్గించుకోవడం ఎలా.. ఆత్మహత్యల నివారణపై చర్చ అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ నిర్వాహకులు, సైకాలజీ సహ ఆచార్యులు డా. కె. లలిత మాట్లాడుతూ మహిళల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్. వెంకటరామిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. పి. సరిత, డా. ఎస్. సునీత, స్పందన ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ధ్యానం అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న ఆర్ఎం గోపాల్‌రెడ్డి

కడప కోటిరెడ్డిసర్కిల్ : ప్రస్తుతం ఒత్తిళ్లతో సతమతమవుతున్న వారికి ధ్యానం ఎంతో ఉపయోగపడుతుందని ఓం శాంతి బ్రహ్మకుమారి, కడప ఆర్టీసీ రీజినల్ మేనేజర్ పొలిమేర గోపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కడప డీపీటీఓ కార్యాలయంలో డ్రైవర్లు, కండక్టర్లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది డ్రైవర్లు ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని, అలాగే సెల్‌ఫోన్లలో కూడా మాట్లాడుతున్నారని తెలిపారు. ప్రతి డ్రైవరు ఉదయం లేచిన వెంటనే కొంతసేపు ధ్యానం చేయడం అలవర్చుకోవడం ఎంతైనా మంచిదన్నారు.